




గజమాలతో బాలకృష్ణకు స్వాగతం



మాట్లాడుతున్న బాలకృష్ణ



బాలకృష్ణ అభివాదం తెలుపుతున్న మహిళ




రాయలసీమ ద్రోహి జగన్

- సమస్యలు పట్టించుకోని సీఎం అవసరమా?
- మిడ్తూరు ఎత్తిపోతల పథకాన్ని నిర్మించాడా?
- సీఎం జగన్‌పై నందమూరి బాలకృష్ణ ఫైర్
- నందికొట్కూరులో స్వర్ణాంధ్ర సాకార యాత్ర
- వేలాదిగా తరలి వచ్చిన అభిమానులు, ప్రజలు







జనసేన జెండాతో బాలకృష్ణ

నందికొట్కూరు, ఏప్రిల్ 15: సీమలో పుట్టి రాయలసీమ ద్రోహిగా సీఎం జగన్ మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయాడని సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. అరాచక పాలన సాగిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ఓటు అస్త్రాన్ని సంధించాలని ఆయన పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర సాకార యాత్రలో భాగంగా సోమవారం నందమూరి బాలకృష్ణ నందికొట్కూరు పట్టణంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ రోడ్‌షోకు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చారు. ఈ సందర్భంగా పటేల్ రోడ్‌లో నిర్వహించిన రోడ్‌లో సీఎం జగన్‌పై బాలకృష్ణ ప్రశ్నలు సంధించారు. జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలపై కపట ప్రేమను చూపుతూ.. సంక్షేమం పేరుతో ఎంగిలి మెతుకులను వేస్తూ.. లక్షల కోట్లను దండుకుంటున్నాడని ఆరోపించారు. ఒక్కఛాన్స్ అంటూ ప్రజలను ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ చేసి అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రంలో అభివృద్ధి అంటే అరాచకం, దోచుకోవడం, దాచుకోవడం అంటూ కొత్త నిర్వచనం చెప్పాడన్నారు. ఇప్పుడ మరోసారి గులకరాయి డ్రామాతో ఎమోషనల్ బ్లాక్‌మెయిల్‌కు జగన్ పార్టీ కుట్ర చేస్తోందన్నారు. అయితే ఈసారి జగన్ పప్పులు ఉడకవన్నారు. జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు నష్టపోయారన్నారు. యువత, ఉద్యోగులు, రైతులు, మైనార్టీలు, దళితులు ఇలా ప్రతి ఒక్క వర్గం ఆర్థికంగా చితికిపోవడమే కాకుండా దాడులకు గురయ్యారన్నారు. అమరావతి రైతులపై ఎస్సీఎస్టీ కేసులు పెట్టించి చరిత్ర పుటల్లోకి జగన్ ఎక్కాడన్నారు. ఇలాంటి అరాచక పాలనకు అంతం పలికేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాక్షసపాలన కావాలో.. సురక్షితపాలన కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలని బాలకృష్ణ ఓటర్లకు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో పసుపు జెండా ఎగురవేయాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. 2019 ఎన్నికల్లో నియోజకవర్గానికి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చారా? అని ఆయన ప్రశ్నించారు. మిడ్తూరు ఎత్తిపోతల పథకాన్ని నిర్మిస్తామన్నారు... నిర్మించాడా? అని ఆయన ప్రశ్నించారు. శ్రీశైలం నీటి ముంపు బాదితులకు ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేశాడా? అని ఆయన ప్రశ్నించగా ప్రజలు లేదు.. లేదు.. అంటూ నినాదాలు చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక మిడ్తూరు ఎత్తిపోతల పథకాన్ని అమలు చేస్తామని, శ్రీశైలం నీటి ముంపు బాధితులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. నియోజకవర్గంలో నివసిస్తున్న బుడగజంగాలకు ఎస్సీ కులధ్రువీకరణ పత్రాలు ఇస్తామని హామీ ఇచ్చారు.

శత్రువును అంతం చేసేందుకే కూటమి

రాష్ట్రంలో ఉన్న ప్రజా శత్రువును అంతం చేసేందుకే టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఏర్పడిందని నందికొట్కూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జయసూర్య అన్నారు. ఈ కూటమిని చూసి వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. వైసీపీని అంతంమొందించేందుకు అపర అనుభవశాలి చంద్రబాబు నాయుడే సరైన వ్యక్తి అని ఈ మూడు పార్టీలు గుర్తించాయన్నారు. చంద్రబాబు నాయుడు, మాండ్ర శివానందరెడ్డిలు వదిలిన బాణమే జయసూర్య అన్నారు. 20 ఏళ్ల తర్వాత 2024లో టీడీపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం, ప్రాజెక్టులకు పుట్టినిల్లు అయిన నందికొట్కూరు ద్వారా తెలుగుగంగ, గాలేరి నగరిని ఏర్పాటు చేసిన ఘనత నందమూరి తారకరామారావుదన్నారు. భవిష్యత్తులో యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలన్నా, రైతులకు తాగు, సాగునీరు దక్కాలంటే టీడీపీ గెలుపు తప్పనిసరి అన్నారు. రైతు కూలీలు, భవననిర్మాణ కార్మికులు బాగుండాలంటే ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నంద్యాల లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి, గుండం రమణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, పలచాని మహేశ్వర్‌రెడ్డి, కాతా రమేష్‌రెడ్డి, వెంకటేశ్వర్లు యాదవ్, గిరీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– జయసూర్య, నందికొట్కూరు నియోజకవర్గ అభ్యర్థి



బాలకృష్ణను చూసేందుకు మిద్దెలపైకి ఎక్కిన అభిమానులు



కర్నూలు కొండారెడ్డిబురుజు వద్ద బాలకృష్ణ రోడ్‌షోకు తరలి వచ్చిన జనాలు

టీడీపీ రాష్ట్ర కార్యదర్శులుగా కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి, చల్లా విజయభాస్కర్‌రెడ్డి



కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి



చల్లా విజయభాస్కర్‌రెడ్డి

బనగానపల్లె , ఏప్రిల్ 15 : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులుగా బనగానపల్లెకు చెందిన కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి, అవుకు పట్టణానికి చెందిన చల్లా విజయభాస్కర్‌రెడ్డిలను నియమిస్తూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవలే వైసీపీలో కీలకంగా ఉన్న కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి, చల్లా విజయభాస్కర్‌రెడ్డి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి చొరవతో చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు. నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు వారికి సముచిత స్థానం కల్పించాలని ఇద్దరినీ టీడీపీ రాష్ట్ర కార్యదర్శులుగా నియమించినట్లు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి, చల్లా విజయ్‌భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు తమపై నమ్మకంపై ఉంచి రాష్ట్ర కార్యదర్శులుగా నియమించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లాకు ఎన్నికల పరిశీలకులు

ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు
ఇంప్రూవ్‌మెంట్ వారికి BEST కోచింగ్
క్లాసులు ఏప్రిల్ 15 నుండి ప్రారంభం హాస్టల్ వసతి కలదు
రాము కోచింగ్ సెంటర్
Opp : New Bustand, Beside Sri Medha Jr.College, Kurnool.
సెల్ : 94400 79639

నంద్యాల (కల్చరల్), ఏప్రిల్ 15: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించేందుకు జిల్లాకు సాధారణ, వ్యయ, పోలీస్ అబ్జర్వర్లు త్వరలో రానున్నారని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఆయన చాంబర్‌లో ఎన్నికల అబ్జర్వర్లు, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ అధికారుల శిక్షణా కార్యక్రమాలపై లైజన్,సెక్టోరల్, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ ఆళ్లగడ్డ, నంద్యాల, బనగానపల్లె, అసెంబ్లీ నియోజకవర్గాలకు సాధారణ పరిశీలకులుగా దినేష్‌కుమార్ (ఐఏఎస్), శ్రీశైలం, నందికొట్కూరు, పాణ్యం, డోన్ నియోజకవర్గాలకు పంకజ్‌కుమార్(ఐఏఎస్)లు రానున్న నేపథ్యంలో ఎన్నికల అబ్జర్వర్ల ఏర్పాట్లపై దృష్టి సారించాలని లైజన్ అధికారులను ఆదేశించారు. నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎస్ మణికందన్ (ఐఆర్ఎఎస్), ఆళ్లగడ్డ, బనగానపల్లె, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులుగా కిరణ్ తొట్టుపురం అసోకన్(ఐఆర్ఎస్), శ్రీశైలం, నందికొట్కూరు , నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులుగా టికారం మీనా(ఐఆర్ఎఎస్), నంద్యాల జిల్లా పోలీస్ అబ్జర్వర్‌గా హిమాన్షు శంకర్ త్రివేది(ఐపిఎస్), రాక దృష్ట్యా ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తగా చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఈ నెల 16వ తేదీలోగా రిటర్నింగ్ అధికారులకు సమర్పించేలా నోడల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పద్మజ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె.శ్రీనివాసులు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె.శ్రీనివాసులు

పోలీసు అధికారులతో ఎస్పీ సమీక్షా సమావేశం



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రఘువీర్‌రెడ్డి

నంద్యాల క్రైం, ఏప్రిల్ 15 : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎస్పీ కె. రఘువీర్‌రెడ్డి పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో డోన్, బనగానపల్లె నియోజకవర్గాల పోలీసు అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమస్యాత్మక గ్రామాలు, వార్డులను గుర్తించి అక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా పోలింగ్ జరిగేలా చూడటమే పోలీసు శాఖ ధ్యేయమని, ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. వివిధ కేసుల్లో బైండోవర్ చేసిన వారిని, వారిని ఎలా బైండోవర్ చేసిందీ, నేర చరిత్ర కలిగినవారి వివరాలను, సమస్యాత్మక ప్రాంతాల్లో కేంద్ర బలగాల ఫ్లాగ్‌మార్చ్ వివరాలు మొదలైన కార్యక్రమాలపై అవగాహన సదస్సులు, కార్యక్రమాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఆళ్లగడ్డ డీఎస్పీ షర్ఫుద్దీన్, డోన్, బనగానపల్లె సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

మహానందీశ్వరుని వార్షిక ఆదాయం రూ.17.5 కోట్లు

మహానంది, ఏప్రిల్ 15: మహానందీశ్వరుని ఈ ఏడాది 2023-24 వార్షిక ఆదాయం రూ.17,50,52,247 అని ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం సాయంత్రం తెలిపారు. ఇందులో జమలు రూ.21,46,20,209, ఖర్చులు రూ.19,62,19,646 పోగా రూ.1,84,00,563 మిగిలిందన్నారు. నికర ఆదాయం 2023-24 రూ.17,50,52,247 వచ్చిందన్నారు.

జగన్ జైలుకెళ్లడం ఖాయం

- నకిలీ విత్తనాలతో రైతుల్ని మోసగిస్తున్న ఎంపీ పోచా
- ప్రజల మధ్య చిచ్చు పెట్టడమే ఎమ్మెల్యే శిల్పా నైజం
- వైసీపీ నాయకుల తీరుపై మండిపడిన బైరెడ్డి, బుడ్డా



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి

ఆత్మకూరు, ఏప్రిల్ 15: మద్యం అమ్మకాల కుంభకోణంలో త్వరలో సీఎం జగన్ జైలుకు వెళ్లడం ఖాయమని నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి మండిపడ్డారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలోని వందల కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో మద్యం, ఇసుక, మైనింగ్ మాఫియా రెచ్చిపోయిందని ఆరోపించారు. అనేక అక్రమాలకు పాల్పడి అందినకాడికి దోచుకున్నారని విమర్శించారు. ప్రత్యేకించి సీఎం జగన్ మద్యం కుంభకోణంలో రూ. వేల కోట్లను సంపాదించుకున్నారని, ఆయన తీహార్ జైలుకు వెళ్లడం ఖాయమని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పేరిట రూ. కోట్ల రూపాయలు కాజేశారని, రాయలసీమకు గుండెకాయలాంటి గుండ్రేవుల ప్రాజెక్టును గాలికి వదిలేశారని అన్నారు. తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్‌ను ప్రజలు ఇంటికి పంపించాలని పిలుపునిచ్చారు. నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి నకిలీ విత్తనాల వ్యాపారంతో రైతులను మోసగించి రూ. కోట్లు గడించారని అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే శిల్పా చక్రపాణిరెడ్డి లాంటి వ్యక్తులను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. ఆయన ఇప్పటికే హైదరాబాద్‌తో సహా అనేక ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ పేరిట దందా చేశారని చెప్పారు.

నిర్భయంగా ఓటు వేయండి : ఎస్పీ

- నంద్యాలలో కేంద్ర సాయుధ బలగాల కవాతు



సాయుధ బలగాల కవాతులో పాల్గొన్న కలెక్టర్ కె.శ్రీనివాసులు, జేసీ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి, ఎస్పీ రఘువీర్‌రెడ్డి, డీఆర్వో పద్మజ తదితరులు

నంద్యాల క్రైం, ఏప్రిల్ 15: సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నంద్యాల పట్టణంలో కేంద్ర సాయుధ బలగాలు కవాతు నిర్వహించాయి. ఈ కవాతులో ఎస్పీతో పాటు కలెక్టర్ శ్రీనివాసులు, జేసీ రాహుల్ కుమార్ రెడ్డి, డీఆర్వో పద్మజ పాల్గొన్నారు. పట్టణంలోని గాంధీచౌక్ నుంచి శ్రీనివాససెంటర్, టెక్కె మార్కెట్‌యార్డు, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్, సాయిబాబానగర్, దేవనగర్ మీదుగా సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు ప్రశాంతవాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని, ఎక్కడ ఎలాంటి గొడవలు, అల్లర్లు జరగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించేవారిని గుర్తించి బైండోవర్ చేశామన్నారు. ఈ కవాతులో నంద్యాల డీఎస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి, సీఐలు చలపతి, రాజారెడ్డి, నరసింహులు, ఇస్మాయిల్, దస్తగిరిబాబు, శివప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాటలు తప్ప.. చేతలేవీ...?

- ప్రకృతి వ్యవసాయంపై చేతులెత్తేసిన జగన్ సర్కార్
- 14 నెలలుగా ఆదర్శ రైతులు, సిబ్బందికి జీతాల్లేవ్
- స్వచ్ఛంద సంస్థలు, కేంద్రం నిధులతోనే సరి
- ఉమ్మడి జిల్లాలో ప్రకృతి వ్యవసాయం పరిస్థితి ఇది

కర్నూలు(అగ్రికల్చర్), ఏప్రిల్ 15:

మానవ మనుగడకు ప్రకృతి వ్యవసాయం తప్ప.. మరో దారి లేదని యావత్ ప్రపంచం గుర్తించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రైతుల చేత ప్రకృతి వ్యవసాయాన్ని చేయించి అప్పుల బారి నుంచి వారిని గట్టెక్కించడమే కాకుండా.. ప్రజలకు నాణ్యమైన పంట ఉత్పత్తులను అందించాలని నిర్ణయించాయి. ఒక ఉద్యమంలా ఈ విధానాన్ని 2018-19 నుంచి అమలు చేస్తున్నాయి. అయితే.. వైఎస్ జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే ప్రకృతి వ్యవసాయానికి తూట్లు పొడిచేలా నిర్ణయాలు తీసుకోవడంతో ఒక అడుగు ముందుకు.. ఐదు అడుగులు వెనక్కు అన్న రీతిలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రకృతి వ్యవసాయం నడుస్తోంది. నాలుగున్నర సంవత్సరాలుగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో పని చేస్తున్న దాదాపు వెయ్యి మంది ఆదర్శ రైతులు, సిబ్బందికి 14 నెలలుగా గౌరవ వేతనం అందకపోవడమే ఇందుకు నిదర్శనం. గోరు చుట్టుపై రోకటి పోటులా జగన్ సర్కార్ తీసుకుంటున్న చర్యల్లో భాగంగా గ్రామైక్య సంఘాలకు ప్రకృతి వ్యవసాయ నిర్వహణను అప్పజెప్పడంతో ఆదర్శ రైతులు, అధికారుల ప్రమేయం తప్పిపోయింది. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఖరీఫ్, రబీ సీజన్లలో సుమారు 12 లక్షల ఎకరాల్లో రైతులు పంటలను సాగు చేస్తున్నారు. అయితే ప్రకృతి వ్యవసాయం విధానంలో 40 నుంచి 60 వేల ఎకరాల్లో మాత్రమే పంటలు సాగవుతున్నాయని అధికారుల లెక్కలు తెలుపుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఉమ్మడి జిల్లాలో మొత్తం 22 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తారో అధికారులకే తెలియాలి.

పైసా విదల్చని జగన్ సర్కార్

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంలో రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని పరుగులు పెట్టించి రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గించి పెద్ద ఎత్తున నాణ్యమైన పంట దిగుబడులు సాధించేలా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ప్రజలకు నాణ్యమైన పంట ఉత్పత్తులు అందేలా ప్రకృతి వ్యవసాయాన్ని అమలు చేస్తామని, ఎటువంటి ఆటంకాలు లేకుండా నిధులను విడుదల చేయించి ఈ విధానాన్ని పరుగులు పెట్టిస్తామని హామీ ఇచ్చారు. రైతులు మొదట్లో ఇదంతా నిజమేనని ఊహించారు. అయితే.. క్రమక్రమంగా ప్రకృతి వ్యవసాయాన్ని జగన్ సర్కార్ గాలికి వదిలేయడంతో ఉమ్మడి కర్నూలు జిల్లా రైతులు దిక్కులు చూడాల్సిన పరిస్థితి దాపురించింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న అరకొర నిధులు అంతర్జాతీయ సంస్థలు అందిస్తున్న నిధులతో ఎలాగోలాగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తాబేలు నడకలా నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలని ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు రాష్ట్ర, జిల్లా అధికారులు ఎంతగా సీఎం జగన్‌ను వేడుకుంటున్నా.. జగన్ మాత్రం ఏమాత్రం స్పందించకపోవడం దారుణం.

14 నెలలుగా జీతాల్లేవ్.. ఇతర మెయింటెనెన్స్ నిర్వహణకు పైసలివ్వని దారుణం

కర్నూలు జిల్లాలో రైతుల చేత ప్రకృతి వ్యవసాయాన్ని పరుగులు పెట్టించేందుకు గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు రాష్ట్ర ఖజానా నుంచి కూడా నిధులను సమకూర్చారు. అంతర్జాతీయ సంస్థల నుంచి కూడా పెద్దఎత్తున నిధులు విడుదలయ్యేలా స్వయంగా ఆ సంస్థల ప్రతినిధులను రాష్ట్రానికి రప్పించి ఏవిధంగా ప్రకృతి వ్యవసాయాన్ని ఇక్కడ అమలు చేస్తున్నారో చూపించేవారు. జగన్ ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో స్వచ్ఛంద సంస్థలు కూడా అరకొరగానే నిధులు విదిల్చాయి. కేంద్ర ప్రభుత్వం కూడా అరకొరగానే నిధులు ఇస్తుండటంపై ప్రకృతి వ్యవసాయం రాష్ట్రంలో ఏ జిల్లాలో కూడా పరుగులు పెడుతున్న దాఖలాలు కనిపించడం లేదు.



ఘన జీవామృతాన్ని తయారు చేస్తున్న రైతులు

గతంలో మాదిరి నిధులు రావడం లేదు

ఉమ్మడి కర్నూలు జిల్లాలో గతంలో ప్రకృతి వ్యవసాయం పరుగులు పెట్టిన విషయం వాస్తవమే. ప్రస్తుతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆశించిన స్థాయిలో అందడం లేదు. దాదాపు 14 నెలల నుంచి జీతాలు అందకపోవడంతో ఆదర్శ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

- ప్రకృతి వ్యవసాయం జిల్లా మేనేజర్ నరేంద్రనాథ్ రెడ్డి, నంద్యాల

జీతాలు ఇవ్వకుంటే ఎన్నికల్లో మా తడాకా చూపిస్తాం

ప్రస్తుతం ఆదర్శ రైతులు గ్రామాల్లో రైతుల వద్దకు ప్రతిరోజూ వెళ్లి ప్రకృతి వ్యవసాయం వల్ల ఏ విధంగా ప్రయోజనాలు అందుతాయో అవగాహన కల్పిస్తున్నారు. క్రమం తప్పకుండా వారు చేస్తున్న ఈ పనుల వల్ల గ్రామాల్లోని వేలాది మంది రైతులతో సన్నిహిత సంబంధాలు నెలకొన్నాయి. ప్రకృతి వ్యవసాయాన్ని వేగంగా ముందుకు వెళ్లకుండా చర్యలు తీసుకోవడంతోపాటు తమకు జీతాలు కూడా చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని వేయి మంది ఆదర్శ రైతులు, సిబ్బంది ఇదే పరిస్థితి కొనసాగితే.. రాబోయే ఎన్నికల్లో తమ సత్తా చూపిస్తామని, జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరిస్తున్నారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో నత్తనడకన ప్రకృతి వ్యవసాయం అమలు జరుగుతున్న తీరు..

సంవత్సరం	రైతులు	విస్తీర్ణం (ఎకరాలు)
2019-20	42,980	46,462
2020-21	64,985	79,140
2021-22	48,966	59,170
2022-23	55,000	25,000
2023-24	42,363	67,968

ఉమ్మడి కర్నూలు జిల్లాలో దాదాపు వెయ్యి మంది ఆదర్శ రైతులు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే గౌరవ వేతనంతో గ్రామాలకు వెళ్లి రైతులకు అవగాహన కల్పించి ప్రకృతి వ్యవసాయాన్ని అమలు చేయాలని ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని నచ్చజెప్పారు. ప్రస్తుతం 14 నెలలుగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో జీతాల్లేవు. కార్యాలయాల నిర్వహణకు మెయింటెనెన్స్ బిల్లులు కూడా ప్రభుత్వం చెల్లించడం లేదు. ఎప్పుడో ఒకసారి జీతాలు అందుతాయనే ఆశతో ఆదర్శ రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని అమలు చేసేందుకు గ్రామాలు తిరుగుతూ రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

399 మంది వలంటీర్ల రాజీనామా

కర్నూలు(న్యూసిటీ), ఏప్రిల్ 15: జిల్లా వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని 399 మంది వలంటీర్లు వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసినట్లు జిల్లా పరిషత్ సీఈఓ జి. నాసరరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 12వ తేదీ వరకు 264 మంది రాజీనామా చేయగా 15న ఒక్కరోజే 135 మంది రాజీనామా చేసినట్లు సీఈఓ తెలిపారు. ఈ రాజీనామాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఆమోదించినట్లు ఆయన పేర్కొన్నారు. కోసిగిలో 46 మంది, కల్లూరులో 38, మద్దికెరలో 03, తుగ్గలిలో 21, ఆదోనిలో16, కౌతాళంలో 11 మంది రాజీనామా చేశారు.

వాహనాల తనిఖీల్లో 3.150 కేజీల వెండి స్వాధీనం

రుద్రవరం, ఏప్రిల్ 15 : రుద్రవరం గ్రామ సమీపంలోని పెట్రోలు బంకు వద్ద సోమవారం వాహనాల తనిఖీల్లో రుద్రవరం ఎస్ఐ నిరంజన్‌రెడ్డి, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి రాణి వాహనాలు తనిఖీ చేశారు. చాగలమర్రి గ్రామానికి చెందిన వెండి వ్యాపారి షేక్ అబ్దుల్లా తన స్కూటీలో వెండిపట్టీలు తీసువెళు తుండగా తనిఖీల్లో గుర్తించామన్నారు. 3.150 కేజీల వెండి స్వాధీనం చేసుకుని ట్రెజరీలో అప్పగించినట్లు వారు తెలిపారు. ఈ వెండి పట్టీలకు ఎలాంటి రశీదులు లేకపోవడంతో సీజ్ చేసినట్లు వారు తెలిపారు.

మే 22 నుంచి ఇంటర్ అడ్మిషన్లు

కర్నూలు(ఎడ్యుకేషన్), ఏప్రిల్ 15: 2024-25 విద్యాసంవత్సరం ఇంటర్మీడియట్ అడ్మిషన్లు మే 22న ప్రారంభం కానున్నాయని ఆర్ఐవో ఎస్‌వీఎస్ గురువయ్యశెట్టి సోమవారం తెలిపారు. మే 15 నుంచి దరఖాస్తుల స్వీకరణ మొదలవుతుందన్నారు. 22 నుంచి మొదటి విడత అడ్మిషన్లు ప్రారంభమవుతాయన్నారు. జూన్ 10 నుంచి రెండో విడత అడ్మిషన్లు తీసుకుంటారని తెలిపారు. జూన్ 1 నుంచి ఇంటర్ తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.

వారంలోపు పేర్లను నమోదు చేసుకోండి

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన

కర్నూలు(కలెక్టరేట్), ఏప్రిల్ 15: సాధారణ ఎన్నికలు-2024 నేపథ్యంలో పోలింగ్ రోజున పోలింగ్ స్టేషన్‌లలో హెల్పర్లుగా విధులు నిర్వహించాలనుకున్న ఎన్‌సీసీ (నేషనల్ క్యాడెట్ కార్ప్స్) మాజీ సైనిక్ ఉద్యోగులు, రిటైర్డు పోలీసులు వారి పేర్లను వారం రోజుల్లోపు నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.జి. సృజన తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఎన్‌సీసీ మాజీ సైనిక ఉద్యోగులు, రిటైర్డు పోలీసులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఎన్‌సీసీ వారికి రాజకీయ పార్టీలకు సంబంధం ఉండకూడదని అన్నారు. నమోదైన పేర్లను పోలీసు శాఖ పరిశీలిస్తుందని అన్నారు. కార్యక్రమంలో డీఆర్వో కే.మధుసూదన్‌రావు, ఎన్నికల సూపరింటెండెంట్ మురళి, సైనిక వెల్ఫేర్ అధికారి, మాజీ సైనిక్ ఉద్యోగులు, రిటైర్డు పోలీసులు పాల్గొన్నారు.

సినీ ఫక్కీలో హత్య

- బీమా డబ్బు కోసం ఓ వ్యక్తిని బలి చేసిన వైనం
- ఎట్టకేలకు హత్య కేసును ఛేదించిన పోలీసులు
- తండ్రీ కొడుకులకు రిమాండ్



వివరాలు వెల్లడిస్తున్న అడిషనల్ ఎస్పీ

ఆత్మకూరు, ఏప్రిల్ 15: ధాన్యం కొనుగోలు చేసే ఓ వ్యాపారి రైతుల నుంచి దిగుబడులను కొనుగోలు చేసి వారికి డబ్బు చెల్లించకుండా ఎగ్గొట్టాలని నిర్ణయించుకున్నాడు. ఇందుకోసం పన్నాగం పడి ఏకంగా తానే మరణించినట్లు చిత్రీకరించేందుకు ప్రయత్నించాడు. అంతేకాదు.. తన చావుకు బీమా డబ్బు వచ్చేలా ముందుగానే డెత్ ఇన్సూరెన్స్ కూడా చేసుకున్నాడు. సినీఫక్కీలో తనకు బదులు మరో అమాయక వ్యక్తిని హత్య చేసి అటు రైతులను మోసం చేయడమే కాకుండా.. ఇటు ఇన్సూరెన్స్ సంస్థ నుంచి డబ్బు కాజేయాలనుకున్నాడు. చివరకు అతని ఎత్తుగడ బయటపడి పోలీసులు దొరికారు. సోమవారం ఆత్మకూరు రూరల్ సర్కిల్ పోలీసుస్టేషన్‌లో నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను మీడియాకు వెల్లడించారు.

మండల కేంద్రమైన పాములపాడుకు చెందిన ఫారూక్‌బాషా ఏకే ట్రేడర్ షాప్‌ను నిర్వహిస్తున్నాడు. అలాగే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేవాడు. ఈక్రమంలోనే రైతులకు సుమారు రూ.కోటి వరకు ధాన్యం కొనుగోలుకు సంబంధించి డబ్బు చెల్లించాల్సి ఉంది. ఎలాగైనా రైతులకు చెల్లించాల్సిన డబ్బు ఎగ్గొట్టాలని ఫారూక్‌బాష నిర్ణయించుకున్నాడు. ఇందుకుగాను తాను మరణించినట్లు సృష్టించి జనాన్ని మోసగించాలనుకున్నాడు. ఇందులో భాగంగానే మూడు నెలల క్రితమే తన మరణానికి సంబంధించి యాక్సిస్ బ్యాంకులో రూ.50 లక్షలు, ఎల్ఐసీ ద్వారా మరో రూ.50 లక్షలు చొప్పున మొత్తం రూ.కోటి డెత్ ఇన్సూరెన్స్ చేయించుకున్నాడు. అనుకున్న ప్రణాళిక ప్రకారం ఈ నెల 1వ తేదీన రాత్రి 10గంటల సమయంలో పాములపాడు మండలం చెలిమిల్ల గ్రామానికి చెందిన శెట్టి ప్రతాప్(35) అనే అమాయకుడిని షాప్‌కు పిలిపించుకున్నాడు. అప్పటికే తాగిన మైకంలో ఉన్న ప్రతాప్‌ను గొనెసంచులు కుట్టే ప్లాస్టిక్ తాడుతో మెడకు గట్టిగా బిగించాడు. అతను అపస్మారక స్థితికి చేరుకోవడంతో గొంతు నులిమి హత్య చేశాడు. తాన అనుకున్న ప్రణాళిక ప్రకారం ఏకే ట్రేడర్స్ షాప్‌లో తాను ముందే తెచ్చుకున్న పెట్రోల్‌ను చల్లి శెట్టి ప్రతాప్ మృతదేహం మీద కూడా పెట్రోల్ పోసి నిప్పటించాడు. మంటలు చెలరేగడంతో తానే ఈ ప్రమాదంలో మరణించినట్లు నమ్మించేలా అతడి సెల్‌ఫోన్, చెప్పులు, బైక్‌ను వదిలేసి పరారయ్యాడు. అయితే ఈ కుట్రలో భాగమైన ఫారూక్‌బాషా కుమారుడు అక్బర్‌బాషా పక్కా ప్లాన్ ప్రకారం అక్కడికి చేరుకుని షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందని, మంటల్లో కాలిపోయిన వ్యక్తి తన తండ్రేనని పాములపాడు పోలీసులను నమ్మించాడు. ఆ మేర కు ఫిర్యాదు చేశాడు. దీనిపై పాములపాడు పోలీసులు యాక్సిడెంటల్ డెత్‌గా కేసు నమోదు చేశా రు. ఆతర్వాత మృతదేహానికి శవపరీక్ష నిర్వహించి వారి బంధువులకు అప్పగించారు. దీంతో ముస్లిం సంప్రదాయపద్ధతిలో ముస్లిం శ్మశాన వాటికలో ఆయన మృతదేహానికి అంత్యక్రియలు జరిగాయి.

భర్త కనిపించలేదని ఫిర్యాదు

ప్రతిరోజూ పాములపాడుకు వెళ్లి వచ్చే తన భర్త శెట్టి ప్రతాప్ నాలుగు రోజులుగా కనిపించకపోవడంతో ఏప్రిల్ 5 తేదీన మృతుని భార్య స్వరూప పాములపాడు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే అప్పటికే ఫారూక్ బాషా మోసపూరితమైన కుట్ర గ్రామంలో ప్రచారమైంది. దీంతో ఏకే ట్రేడర్స్‌లో మరణించిన శెట్టి ప్రతాప్‌కు ఉన్న దుస్తులను ఆమె పరిశీలించి తన భర్తవిగా నిర్ధారించింది. దీనిపై ఆమె ఈ నెల 12వ తేదీన మళ్లీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి మిస్టరీని ఛేదించాలని అడిషనల్ ఎస్పీ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఒక బృందాన్ని పాములపాడుకు పంపించారు. ఇందులో భాగంగానే మూడు రోజుల క్రితం ఖననం చేసిన మృతదేహాన్ని వెలికితీసి మరోసారి శవపంచనామా చేశారు. మృతదేహానికి ఉన్న ఆనవాళ్లను గుర్తించి మృతుడు శెట్టి ప్రతాప్‌గా పోలీసులు గుర్తించారు. అదేవిధంగా పరారీలో ఉన్న ఫారూక్‌బాషా కోసం గాలింపు మొదలుపెట్టారు. అయితే ఎట్టకేలకు ఫారూక్‌బాషా, ఆయన కుమారుడు అక్బర్‌బాషాను పోలీసులు పట్టుకున్నారు. ఇద్దరి నిందితులను కోర్టులో హాజరుపర్చగా మెజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించారు. కేసును ఛేదించిన ఆత్మకూరు రూరల్ సీఐ నాగభూషణ్, పాములపాడు ఎస్సై అశోక్, వారి సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా తుగ్గలి నాగేంద్ర



మద్దికెర/తుగ్గలి, ఏప్రిల్ 15: తుగ్గలి మండలం తుగ్గలి గ్రామానికి చెందిన రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ తుగ్గలి నాగేంద్రకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాధ్యతలను టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అప్పగించారు. తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పీటీసీ వరలక్ష్మి గత కొన్ని రోజులుగా పార్టీకి దూరంగా ఉన్నప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తూ వచ్చారు. అయితే టీడీపీపై అలకబూనిన ఆ దంపతులు అధినేత చంద్రబాబు పత్తికొండ పర్యటన వచ్చినప్పుడు టీడీపీలో చేరారు. దీంతో తుగ్గలిలో టీడీపీకి భారీ మెజారిటీ తీసుకు రావాలనే ఉద్దేశంతో పార్టీలో చేరినప్పటి నుంచి తుగ్గలి నాగేంద్ర దంపతులు ప్రతి రోజు పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమపై ఎంతో నమ్మకంతో పదవిని అందించారని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా టీడీపీ విజయం కోసం తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు.

వైసీపీ అభ్యర్థుల కోడ్ ఉల్లంఘన

బీవై రామయ్య, విరూపాక్షిపై కేసు నమోదు

ఆస్పరి, ఏప్రిల్ 15: ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన అభియోగాలపై వైసీపీ ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య, ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షిపై ఆస్పరి పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. వైసీపీ నాయకులు ఇంటింటికి తిరిగేలా ఎన్నికల అధికారుల నుంచి అనుమతులు తీసుకున్నారు. అయితే కోడ్‌కు విరుద్ధంగా ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు, వైసీపీ నాయకులు ర్యాలీ, సభ నిర్వహించారు. బాణసంచా పేల్చుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ ఎజాజ్ అహ్మద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు కేసు నమోదు చేసినట్లు సీఐ హనుమంతప్ప తెలిపారు.

ఆంధ్రజ్యోతి చిన్న ప్రకటన - పెద్ద స్పందన CLASSIFIEDS

CHANGE OF NAME

I, **SYED ABDUL MANNAN** (Old Name) R/o.H.No:78/3-11-A2, Vitthal Nagar, Krishna Nagar, Kurnool dist, AP., have changed my name as **SYED ABDUL MANNAN QUADRI** (New Name)

AJL-180447

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ **7382114647**

AJA-176986

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ / యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

ఇక రెండు రోజులే

- 18న సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్
- ప్రారంభం కానున్న నామినేషన్ల ఘట్టం
- శుభ ముహూర్తం కోసం అభ్యర్థుల హడావిడి
- నామినేషన్ల ఏర్పాట్లలో అధికార యంత్రాంగం



కర్నూలు, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రక్రియ మరో ఘట్టంలోకి చేరుకోబోతోంది. మార్చి 16న కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూలు ఇచ్చింది. అంతలోనే నెల గడిచిపోయింది. గురువారం 18వ తేదీన నామినేషన్ల పర్వం ఆరంభం కానుంది. 25వ తేది వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఎనిమిది రోజుల్లో ఈ తతంగం పూర్తి అవుతుంది. మార్చి 16న కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం రాష్ట్రంలో 4వ విడత ఎన్నికలు జరగనున్నాయి. షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి పోలింగ్ జరిగే మే 13 వరకు 58 రోజుల వ్యవధిలో ఇప్పటికే 30 రోజులు గడిచిపోయాయి. టీడీపీ, వైసీపీ ప్రధాన పార్టీలు ఓ దఫా ప్రచారం కూడా పూర్తి చేశారు. టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు, వైసీపీ అధ్యక్షుడు, సీఎం జగన్ జిల్లాలో ఎన్నికల ప్రచార సభలు నిర్వహించారు. పల్లె, పట్నం వీధుల్లో ప్రచారం హోరెత్తిస్తున్నారు. ఇంటింటి ప్రచారానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. అదే క్రమంలో 18వ తేది గురువారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది.

శుభ ముహూర్తం కోసం:

నామినేషన్లు దాఖలు చేయడానికి తమ పేరు, జన్మ నక్షత్రం ఆధారంగా శుభ ముహూర్తం కోసం ప్రధాన పార్టీ అభ్యర్థులు జ్యోతిష్య పండితులను సంప్రదిస్తున్నారు. అందు లో 18, 19 తేదీల్లో తిథి, వార నక్షత్రం, యోగం బలంగా ఉన్నాయని, ఈ రెండు రోజులు శుభప్ర దమైనవని జ్యోతిష్య పండితుడు వెల్లాల మధుసూదన్‌శర్మ తెలిపారు.

ఏర్పాట్లలో అధికారులు నిమగ్నం:

కర్నూలు పార్లమెంట్ స్థానానికి రిటర్నింగ్ అధికారిగా కలెక్టరు డాక్టర్ జి. సృజన ఉన్నారు. ఎంపీ అభ్యర్థుల నుంచి కర్నూలు కలెక్టరేట్ ఛాంబర్‌లో నామినేషన్లు స్వీకరిస్తారు. కోడుమూరు నియోజకవర్గం ఆర్ఓ కర్నూలు ఆర్డీఓ ఎం. శేషిరెడ్డి కర్నూలులోని ఆర్డీఓ ఆఫీసులోనే నామినేషన్లు స్వీకరిస్తారు. కర్నూలు నియోజకవర్గ ఆర్ఓ నగరపాలక సంస్థ కమిషనర్ భార్గవతేజ తన ఆఫీసులో, పత్తికొండ నియోజకవర్గం ఆర్ఓ ఆర్డీఓ నాగలక్ష్మి ఆర్డీఓ కార్యాలయంలో, ఆదోని నియోజకవర్గం ఆర్ఓ సబ్ కలెక్టరు శివనారాయణశర్మ ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో, ఎమ్మిగనూరు ఆర్ఓ నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టరు టి. చిరంజీవి ఎమ్మిగనూరు తహసీల్దారు కార్యాలయంలో, మంత్రాలయం ఆర్ఓ హంద్రీ నీవా స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఏ. మురళి మంత్రాలయం తహసీల్దారు కార్యాలయంలో, ఆలూరు నియోజకవర్గం ఆర్ఓ హంద్రీనీవా యూనిట్-4 స్పెషల్ డిప్యూటీ కలెక్టరు డి. రామునాయక్ ఆలూరు తహసీల్దారు కార్యాలయంలో, పాణ్యం నియోజకవర్గం ఆర్ఓ కర్నూలు జేసీ నారపురెడ్డి మౌర్య జేసీ ఛాంబర్‌లో నామినేషన్లు స్వీకరిస్తారు. ఆమేరకు ఏర్పాట్లు చేశారు. 21వ తది ఆదివారం సెలవు కావడంతో ఆ రోజు మినహా మిగిలిన రోజుల్లో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు స్వీకరిస్తారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

పాములపాడు, ఏప్రిల్ 15: మండల కేంద్రంలో మోటారు సైకిల్, టిప్పర్ ఢీకొన్న ఘటనలో మహేశ్ (24) అనే యువకుడు మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. చెలిమిళ్ల గ్రామానికి చెందిన మహేశ్ సోమవారం పాములపాడు వెళ్లాడు. తిరిగి చెలిమిళ్ల గ్రామానికి మోటారు సైకిల్‌పై వెళ్తుండగా గ్రామ శివార్లలోని ఎస్సార్బీసీ కాలువ వంతెనపై నేషనల్ హైవే పనులకు మట్టిని తరలిస్తున్న టిప్పర్ ఢీకొంది. తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనంలో కర్నూలుకు తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. మృతుని తండ్రి శివన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

జన్మదిన శుభాకాంక్షలు

సెల్ : 99854 11369

ఆంధ్రజ్యోతి పత్రిక కోసం సంప్రదించండి.

సెల్ : 99854 11364

కర్నూలు: 99854 11141, 99854 02424, 99854 02544, 97036 18696, 99854 02890, 99591 77333. ఆదోని: 97036 18726. ఎమ్మిగనూరు: 78931 48646. నంద్యాల: 99854 02121 డోన్: 94911 02749 నందికొట్కూరు: 83092 18935

అగ్ని ప్రమాదాలపై జాగ్రత్త వహించాలి


అగ్నిమాపక యంత్ర విన్యాసాలు చేస్తున్న దృశ్యం

ఆత్మకూరు, ఏప్రిల్ 15: అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ఫైర్ ఆఫీసర్ భీముడునాయక్ పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక గౌడ్‌సెంటర్‌లో అగ్నిమాపక వాహన విన్యాసాలను ప్రదర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అగ్నిప్రమాద సమయాల్లో ప్రజలు జాగ్రత్తలు పాటించి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలన్నారు. అదేవిధంగా మంటల్లో చిక్కుకున్నట్లయితే పొగను పీల్చుకోకుండా నేలపై పాకుతూ బయటికి రావాలన్నారు. ఒకవేళ దుస్తులకు నిప్పంటుకుంటే నేలపై పొర్లడం, దుప్పట్లను కప్పుకోవడం వల్ల గాయాల బారిన పడకుండా ప్రమాదాన్ని తగ్గించవచ్చన్నారు. అంతేకాకుండా మంటలు వ్యాపిస్తున్నప్పుడు ఇసుక, నీరు చల్లడం వల్ల మంటలను అదుపుచేయవచ్చన్నారు. కాగా పట్టణ వాసులకు అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా జన సంచార ప్రాంతాల్లో ప్రత్యేక ప్రదర్శనను ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేసి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు.

యువతకు 20 లక్షల ఉద్యోగాలు


సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న ఎన్ఎండీ ఫరూక్

గోస్పాడు, ఏప్రిల్ 15 : రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రాగానే యువతకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మాజీ మంత్రి, నంద్యాల టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. సోమవారం మేజర్ పంచాయితీ యాళ్ళూరు గ్రామంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అంధకారం చేసిన జగన్‌ను సాగనంపడానికి అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రైతులను పూర్తిస్థాయిలో మోసం చేశాడని, సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా అన్యాయం చేశారని అన్నారు. నంద్యాల అసెంబ్లీ, పార్లమెంట్‌కు రెండు ఓట్లు టీడీపీ అభ్యర్థులకు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాటంరెడ్డి తులసీశ్వరరెడ్డి, ఎన్ఎండీ ఫయాజ్, యాళ్ళూరు మాజీ ఉపసర్పంచ్ గంగుల వెంకటరెడ్డి, గంగుల శంకర్‌రెడ్డి, కడ్డీల కృష్ణారెడ్డి, బలుస అరవింద ప్రసాద్, పల్లె విశ్వనాథ్‌రెడ్డి, పెద్ద హుసేని, జిన్నా శ్రీనివాసరెడ్డి, బాలీశ్వరరెడ్డి, ఓబుల్‌రెడ్డి, టీడీపీ నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఫరూక్‌తోనే నంద్యాల అభివృద్ధి

నంద్యాల(నూనెపల్లె), ఏప్రిల్ 15 : నంద్యాల అభివృద్ధి ఎన్ఎండీ ఫరూక్‌తోనే సాధ్యమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక 4వ వార్డు టీడీపీ నాయకుడు తిరువీధి మణికంఠ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలోని సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు మజీద్, పల్లె వెంకటసుబ్బయ్య, ఆయుబ్, షఫి, తిరువీధి శ్రీనివాసులు, గంగాధర్, ధివాకర్, చెంచయ్య, జనసేన నాయకులు పిడతల సుధాకర్, పబ్బతి రవికుమార్, సందీప్, నాగేశ్, షబ్బీర్, అశోక్, చంటి, సుమన్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

రేపు సీతారాముల కల్యాణం


సీతారాముల కల్యాణానికి ముస్తాబవుతున్న కోదండరామాలయం

నంద్యాల (కల్చరల్), ఏప్రిల్ 15: నంద్యాల సంజీవనగర్ కోదండరామాలయంలో బుధవారం సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్నట్లు భగవత్ సేవా సమాజ్ కమిటీ అధ్యక్షుడు సముద్రాల సూరయ్య తెలిపారు. కల్యాణం అనంతరం సీతమ్మ వారికి వడిబియ్యం కార్యక్రమం ఉంటుందన్నారు. సాయంకాలం కల్యాణ ఉత్సవ మూర్తులకు గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు. 18న సీతారామల పట్టాభిషేక మహోత్సవం జరుగుతుందన్నారు.

PUBLIC NOTICE

UNDER the instructions of my Client M/s. Shriram Finance Limited, Chennai, Branch at Nandyal. I issue the following notice to general public. My Clients intends to grant loan to **Smt. Juturu Gopi Lakshmi, W/o. Tekula Lakshmaiah, D.No.3-72/4, Nethajinagar, Atmakur Village & Mdl, Nandyal Dt.,** by keeping the below mentioned propertie of him as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges, Mortgages, Sale agreements, Court attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice. Otherwise later objections will not bind on my client in this regard.

Sy.No.786/1 Pyki, Plot No: Southern Portion of Plot No.6 and Northern Portion of Plot No.5
Measurements/Extent: Ac. 0.02.95 Cents or 0.012 Hectors
BOUNDARIES: **East:** Land of others, **West :** 30 feet wide Road, **North:** Northern Portion of Plot No.6 sold to M.Lalitha on the same day, **South:** Southern Portion Plot No.5

T.V. PRASAD
Advocate, Nandyal.

శాంతిరాం ఫార్మసీ విద్యార్థుల ప్రతిభ

పాణ్యం, ఏప్రిల్ 15 : మండలంలోని శాంతిరాం ఫార్మసీ కళాశాల విద్యార్థులు క్రికెట్ పోటీలో ప్రతిభ సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూదన్‌శెట్టి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన విజయవాడ కెవిఎస్ఆర్ సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫార్మసీ కళాశాలల క్రికెట్ పోటీల్లో శాంతిరాం ప్రథమ స్థానం సాధించిందన్నారు. విద్యార్థులను కళాశాల ఎండీ శివరాం, కళాశాల సిబ్బంది అభినందించారు.

ఉపాధి పనులపై విచారణ

వెలుగోడు, ఏప్రిల్ 15: వెలుగోడు మండలంలోని అబ్దుల్లాపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి అక్రమాలపై ఆ గ్రామ సర్పంచ్ అంబాల నాగలక్ష్మమ్మ ఇటీవల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. సోమవారం ఏపీడీ అన్వరా బేగ్, అబ్దుల్లాపురం చేరుకుని ఉపాధి పనులపై జరుగుతున్న అక్రమాలపై విచారణ చేపట్టారు. ఈ సమయంలో ఏపీవో మల్లికార్జున, టీఏ ఉపాధి కూలీల మధ్య వాగ్వావాదాలు చోటు చేసుకున్నాయి. పూర్తి విచారణ చేసిన ఏపీడీ నివేదికను ఉన్నతాధికారులకు పంపి చర్యలు తీసుకుంటామన్నారు.

PUBLIC NOTICE

UNDER the instructions of my Client M/s. Shriram Finance Limited, Chennai, Branch at Nandyal. I issue the following notice to general public. My Clients intends to grant loan to **Sri Dudekula Sadik Basha, S/o. Abdul Kalam, D.No.2-54, Pedda Bazar, Guvvala kuntla Village, Kothapalle Mandal, Kurnool Dt.,** by keeping the below mentioned propertie of him as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges, Mort gages, Sale agreements, Court attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice. Otherwise later objections will not bind on my client in this regard.

Sy.No. 829/B Pyki, Plot No: 44
Measurements/Extent: Ac. 0.02.51 Cents or 0.010 Hectors
BOUNDARIES: **East:** Site of Puram Sreeramulu, **West** : 20 feet wide Rastha, **North**: Plot No:43, **South**: Plot No:45.

T.V. PRASAD
Advocate, Nandyal.

18న చెన్నకేశవ స్వామి రథోత్సవం

పగిడ్యాల, ఏప్రిల్ 15: పగిడ్యాలలోని లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్సవం ఈ నెల 18న నిర్వహిస్తున్నట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి ఎస్. రామలింగేశ్వరరెడ్డి తెలిపారు. తిరుణాల సందర్భంగా 17న లక్ష్మీచెన్నకేశవస్వామి, సీతారాములవారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18న స్వామి వారి రథోత్సవం, 19న పారువేట, 20న వసంతోత్సవం వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి


టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

చిచ్చుపెట్టడమే శిల్పా నైజం

మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి

ఆత్మకూరు, ఏప్రిల్ 15: ప్రజల పట్ల చిచ్చుపెట్టడమే ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి నైజమని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరులో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, బుడ్డా రాజశేఖర్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. బుడ్డా 40ఏళ్లలో ఎన్నడూ లేనిది మసీద్ నిర్మాణంలో కలిసి మెలిసి ఉన్న ప్రజల్లో చిచ్చురేపి హిందూ, ముస్లిం గొడవలకు కారణమయ్యారని ఆరోపించారు. ఎమ్మెల్యే శిల్పా నీచ రాజకీయాల వల్లే అమాయక హిందూ, ముస్లింలు జైలు పాలయ్యారని అన్నారు. ఇలాంటి నాయకులను నమ్మి మళ్లీ మోసపోవద్దని హితవు పలికారు. ఆత్మకూరులో 12రోజులకు ఓసారి తాగునీటి సరఫరా జరుగుతుందని, ఇందుకు కారణం ఎమ్మెల్యే శిల్పానేనని ఆరోపించారు. తాను సిద్ధాపురం ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయించడం వల్లే ఇంతకాలం భూగర్భజలాలు పెరిగి నీటి సమస్య తగ్గిందని అన్నారు. అయితే గత ఏడాది సిద్ధాపురం నీటినిల్వలు ఉంచకపోవడం వల్లే ఈ ఏడాది నీటిఎద్దడి వాటిల్లిందన్నారు. అలాగే ఆత్మకూరులో శాశ్వతంగా తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రూ.120కోట్లతో నాన్‌అమృత్ స్కీంను మంజూరు చేయిస్తే ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆపథకాన్ని గాలికి వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆ పార్టీ ముఖ్య నాయకులు కంచర్ల గోవిందరెడ్డి, బన్నూరు రామలింగారెడ్డి, వేణుగోపాల్, శివప్రసాద్‌రెడ్డి, అబ్దుల్లాపురం బాషా ఉన్నారు.

ఎమ్మెల్యే శిల్పాకు భారీ షాక్..!

ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డికి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్ల సహా పలువురు సీనియర్ నాయకులు వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే బుడ్డా టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 12వ వార్డు కౌన్సిలర్ అఫ్రోజ్‌జహా, ఆమె భర్త బోర్‌వెల్ రహీంతో పాటు సుమారు 50కుటుంబాలు చేరారు. అలాగే 5వ వార్డు కౌన్సిలర్ గౌస్‌ఆజం, రైతు సంఘం నాయకులు టపాల్ లియాఖత్‌అలితో పాటు సుమారు 150 కుటుంబాలు మాజీ ఎమ్మెల్యేలు బైరెడ్డి రాజశేఖరరెడ్డి, బుడ్డా రాజశేఖరరెడ్డి సమక్షంలో టీడీపీలోకి చేరారు. 8వ వార్డు కౌన్సిలర్ జరీనా బేగం, ఆమె భర్త మహబతుల్లా ఆధ్వర్యంలో 150కుటుంబాలు టీడీపీలోకి చేరారు. కరివేన గ్రామానికి చెందిన వ్యవసాయ సలహా మండలి ఆత్మకూరు మండల చైర్మన్ కొండల రావు, గ్రామ ముఖ్య నాయకులు ఆర్.రవీంద్రనాయక్ ఆధ్వర్యంలో 200కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు. ఆత్మకూరు టీడీపీ కార్యాలయం నందు సిద్ధాపురం గ్రామానికి చెందిన ఏడుకొండలు, వెంకటేశ్వర్లు, హరి, ఆంజనేయులు, నాగమ్మ, తులసమ్మ తదితరులు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు. అలాగే నల్లకాల్వ గ్రామం నుంచి సృజన్, రఘు, సుధాకర్, మల్లయ్య, రాజు, ప్రతాప్, సుబ్బయ్య, డేవిడ్ తదితరులు మాజీ ఎమ్మెల్యే బుడ్డా సమక్షంలో టీడీపీలోకి చేరారు. కొత్తరామాపురం గ్రామానికి చెందిన రమేష్, షాబోలు పెద్దలింగస్వామి, వినోద్ కుమార్ నాయక్, సురేష్‌బాబు, రామాంజనేయులుతో పాటు 30కుటుంబాలు వైసీపీని వీడిలోకి చేరారు. కురుకుంద గ్రామానికి చెందిన వలంటరీ నాగేంద్ర, మాజీ విద్యాకమిటీ చైర్మన్ వనమాల పుల్లయ్యతో పాటు పలువురు కుటుంబాలు టీడీపీ లోకి చేరారు. ఈలెక్కన ఆత్మకూరు మండలంలో ఒకేరోజు సుమారు 700కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరడంతో వైసీపీకి గట్టి దెబ్బ తగిలిందని చెప్పవచ్చు. కాగా ఇంకా ఆత్మకూరు పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో అనేక చేరికలు ఉన్నాయని టీడీపీ నాయకులు పేర్కొంటున్నారు.


15ఏటిఎం8. టీడీపీలోకి చేరిన వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ కొండలరావు

వైసీపీకి షాక్


మాండ్ర సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

పాములపాడు, ఏప్రిల్ 13 : పాములపాడులో మాజీ సింగల్ విండో చైర్మన్ ఆళ్ళగడ్డ హరిసర్వోత్తమరావు ఆధ్వర్యంలో వెయ్యి మంది వైసీపీని విడి నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జయసూర్య సమక్షంలో టీడీపీలో చేరారు. మండలంలో సీనియర్ నేత హరిసర్వోత్తమరావు వైసీపీని వీడి టీడీపీకి మద్దతుగా నిలిచారు. పాములపాడు, ఇస్కాల, మిట్టకందాల గ్రామాల నుంచి భారీగా టీడీపీలో చేరారు. రఘురామిరెడ్డి, భీమశంకర్, రాములమ్మ, పెద్ద వెంకటేశ్వరరావు, షేక్ నబిరసూల్, మన్నెం పుల్లయ్య, మద్దిలేటి, వెంకటేశ్వర్లు, సుంకన్న జలాల్‌బాషా గ్రామ నాయకులు ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు.

వైభవంగా సహస్ర దీపాలంకరణ సేవ


పల్లకీలో ఊరేగుతున్న స్వామి, అమ్మవార్లు

శ్రీశైలం, ఏప్రిల్ 15 : శ్రీశైల క్షేత్రంలో సోమవారాన్ని పురస్కరించుకొని భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లకు సాయంత్రం సహస్ర దీపాలంకరణ సేవను దేవస్థానం ఘనంగా నిర్వహించింది. కార్యక్రమంలో ముందుగా స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి వేదికపై ఆశీనులను చేశారు. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్చారణలతో పూజలు చేశారు. అనంతరం సహస్ర దీపాలంకరణ సేవను నిర్వహించారు.

శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళం

శ్రీశైల క్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న నిత్యా అన్నప్రసాద వితరణ పథకానికి భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన కొత్తపల్లి నాగలక్ష్మీ అనే భక్తురాలు రూ. 1,01,116ల విరాళాన్ని పర్యవేక్షకులు నాగరాజుకు అందజేశారు. అధికారులు దాతకు సామివారి శేషవస్త్రం, స్వామి, అమ్మవార్ల చిత్రపటం, ప్రసాదాలు అందజేసి సత్కరించారు.

శ్రీశైలంలో రేపు శ్రీరామనవమి వేడుకలు

శ్రీశైల క్షేత్రంలో 17న బుధవారం శ్రీరామనవమిని పురస్కరించుకొని దేవస్థానం పరిధిలోని శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణం వేడుకను దేవస్థానం ఘనంగా నిర్వహించనుంది. బుధవారం ఉదయం 9.30 గంటలకు సీతారాముల కల్యాణం జరిపించనున్నారు. అంతకముందు సీతారాములవారికి, ప్రసన్నాంజనేయస్వామికి విశేష పూజలు నిర్వహించనున్నారు. తరువాత కల్యాణోత్సవంలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని పఠిస్తారు. కల్యాణోత్సవం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతికి పూజలు చేసి సీతారామచంద్రమూర్తికి కల్యాణోత్సవం జరిపించనున్నారు.

జిల్లాకు మంచి పేరు తేవాలి: ఎస్పీ


తమిళనాడుకు తరలివెళ్తున్న పోలీస్ సిబ్బందికి దిశానిర్దేశం చేస్తున్న ఎస్పీ రఘువీర్‌రెడ్డి

నంద్యాల క్రైం, ఏప్రిల్ 15 : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తమిళనాడు రాష్ట్రంలో ఎన్నికల విధుల్లో పాల్గొనేందుకు జిల్లా నుంచి వెళుతున్న పోలీసు సిబ్బంది అక్కడ నిష్పక్షపాతంగా విధులు నిర్వహించి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డి ఆకాంక్షించారు. తమిళనాడు రాష్ట్రంలో ఎన్నికల విధుల్లో పాల్గొనేందుకు వెళుతున్న 199మంది సివిల్ పోలీసులు, 170మంది హోంగార్డులు మొత్తం 369మందికి సోమవారం నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. ఎస్పీ వారినుద్దేశించి మాట్లాడుతూ అందరూ ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలన్నారు. వేసవి కాలం అయినందున ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని, వాటర్ బాటిళ్లను ఎల్లప్పుడు వెంట తీసుకువెళ్లాలని సూచించారు. విధి నిర్వహణలో ఏవైనా ఇబ్బందులు, సమస్యలుంటే వెంటనే తనకు ఫోన్ చేయాలని సూచించారు. శక్తివంచనలేకుండా ఎన్నికల విధుల్లో పాల్గొని నంద్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని మరోమారు సిబ్బందికి చెప్పారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు


సీతారాముల కల్యాణాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ఆత్మకూరు రూరల్ ఏప్రిల్ 15: మండలంలోని బాపనంతాపురం గ్రామంలో సీతారాముల, లక్ష్మణ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. నాలుగు రోజులపాటు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతారాముల కల్యాణాన్ని భక్తుల కోలాహలం నడుమ వైభవంగా నిర్వహించారు.

ఘనంగా మహానందీశ్వరుడికి పల్లకీ సేవ


మహానందిలో పల్లకి సేవ ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

మహానంది, ఏప్రిల్ 15: మహానంది క్షేత్రంలో సోమవారం రాత్రి పల్లకి సేవా ఉత్సవాన్ని ఆలయ వేదపండితులు, అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తుల విగ్రహాలను ప్రత్యేక పల్లకీ పై ఆశీనులు గావించారు. ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

కోతుల దాడిలో విద్యార్థినికి గాయాలు

పాణ్యం, ఏప్రిల్ 15 : మండలంలోని ఏపీ మోడల్ పాఠశాలలో 9వతరగతి చదువుతున్న బి. లీలావతి అనే విద్యార్థిని కోతుల దాడిలో గాయపడింది. సోమవారం పాఠశాలలో ఉండగా హఠాత్తుగా కోతులు దాడి చేసి గాయపర్చడంతో చేయికి తీవ్ర గాయమైంది. బాలికను నంద్యాల ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

నందికొట్కూరు రూరల్, ఏప్రిల్ 15: నిరుపేద కుటుంబానికి మెగా ఫౌండేషన్ అధ్యక్షులు బోరెల్లి వెంకటరాముడు ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. సోమవారం జూపాడుబంగ్లా మండలం మండ్లెం గ్రామానికి చెందిన ఎం.నాగన్న భార్య ఎం.శాంతమ్మ(30) అనారోగ్య సమస్యతో మృతి చెందింది. శాంతమ్మ కుటుంబ సభ్యులకు మెగా ఫౌండేషన్ వారు మూడు వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బండి నాగరాజు, సుధాకర్ పాల్గొన్నారు.

బాలయ్య పర్యటన సక్సెస్

భారీగా తరలి వచ్చిన కార్యకర్తలు, అభిమానులు, కిక్కిరిసిన రోడ్లు





నందికొట్కూరు ఏప్రిల్ 15: నందికొట్కూరులో జరిగిన స్వర్ణాంధ్ర సాకార యాత్రకు భారీగా నియోజకవర్గ ప్రజలు తరలివచ్చారు. బాలకృష్ణ రాకతో నియోజకవర్గంలో కొత్త ఉత్సాహం నెలకొంది. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. అరకిలోమీటరు రోడ్డుషో 45 నిమిషాల పాటు జరిగిందంటే జనం ఏమేరకు వచ్చారో ఇట్టే అర్థమవుతోంది

- బాలకృష్ణను చూసిన అభిమానులు, కార్యకర్తలు, యువత కేరింతలు కొట్టారు.
- మహిళలు సహితం సెల్‌ఫోన్‌లతో బాలకృష్ణను ఫొటోలు తీసేందుకు ఆసక్తి చూపారు.
- 12 వేల నుంచి 15 వేల వరకు జనం వచ్చినట్లు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి.
- రోడ్డు షో అంతా బాలకృష్ణ, తెలుగుదేశం పార్టీ పాటలతో హోరెత్తిపోయింది.




యాత్రకు తరలివస్తున్న పగిడ్యాల నాయకులు

నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి



శిక్షణ తరగతుల్లో పాల్గొన్న కలెక్టర్ శ్రీనివాసులు

ఆళ్లగడ్డ, ఏప్రిల్ 15: వచ్చే ఎన్నికల్లో పీవో, ఏపీవోలు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ శ్రీనివాసులు సూచించారు. ఆళ్లగడ్డ పట్టణంలోని వైపీపీఎం కళాశాలలో సోమవారం పీవో, ఏపీవోలకు ఎన్నికల విధుల నిర్వహణపై శిక్షణ తరగతులను ఆళ్లగడ్డ అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నిర్వహణలో అనుమానాలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకరావాలని సూచించారు. కార్యక్రమంలో ఏఆర్వో నజీర్ అహమ్మద్, నియోజకవర్గంలోని మండలాల తహసీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల పరిశీలకుడి నియామకం

ఆళ్లగడ్డ, ఏప్రిల్ 15: త్వరలో జరగనున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఎన్నికల పరిశీలకులను నియమించారు. ఇందులో ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకుడిగా కేవీ సుబ్బారెడ్డిని నియమించారు.

ఎన్నికల విధులకు 127 మంది ఉపాధ్యాయులు

కొలిమిగుండ్ల, ఏప్రిల్ 15: రానున్న సార్వత్రిక ఎన్నికలలో పీవోలు, ఏపీవోలుగా విధులు నిర్వహించేందుకు కొలిమిగుండ్ల మండలం నుంచి 127 మంది ఉపాధ్యాయులు ఎంపికైనట్లు ఎంఈఓ అబ్దుల్ కలామ్ సోమవారం తెలిపారు. వీరందరికీ బనగానపల్లెలో శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయని, మొదటి విడత శిక్షణ తరగతులకు సోమవారం 86 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారని ఆయన తెలిపారు. మిగతా వారు రెండో విడత శిక్షణ తరగతులకు హాజరవుతారన్నారు.

వైసీపీకి రోజులు దగ్గరపడ్డాయి

రుద్రవరం, ఏప్రిల్ 15: వైసీపీకి రోజులు దగ్గరపడ్డాయని టీడీపీ నాయకుడు భార్గవరామ్‌నాయుడుఅన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని అన్నారు. ప్రజల చూపు టీడీపీ వైపు ఉందని అన్నారు. మండలంలోని బి.నాగిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన ప్రసాద్, చిన్న నరసింహుడు, నరసింహులు, శ్రీరాములు, నరేంద్ర వారితో పాటు మరికొన్ని కుటుంబాలు వారు టీడీపీలో చేరాయి.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

ఉయ్యాలవాడ, ఏప్రిల్ 15: మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి తెలిపారు. సోమవారం అల్లూరు, ఎస్.కొత్తపల్లె గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల నాయకులు మారంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కూడాల నారాయణరెడ్డి, బోరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, సింగిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, బోరెడ్డి నర్శిరెడ్డి, మోహన్‌రెడ్డి, గడ్డం దస్తగిరి రెడ్డి, కర్నాటి మహేశ్వరరెడ్డి, కాతా రామస్వామిరెడ్డి, శశిధర్‌రెడ్డి, నూక చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి ఎంపికపై హర్షం

బనగానపల్లె, ఏప్రిల్ 15: బనగానపల్లె పట్టణానికి చెందిన కాటసాని చంద్రశేఖర్‌రెడ్డిని టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించడంపై బనగానపల్లె పట్టణంలోని ఆయన స్వగృహంలో సోమవారం పలువురు అభినందించారు. నంద్యాల జిల్లా టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు టంగుటూరు శ్రీనయ్య ఆధ్వర్యంలో చంద్రశేఖర్‌రెడ్డికి అభినందించారు. అలాగే కాటసాని చంద్రశేఖర్‌రెడ్డిని టీడీపీ నాయకులు వంగల పరమేశ్వర్‌రెడ్డి, రిటైర్డు హెచ్‌ఎం ఐఎస్ ఫక్కీర్‌రెడ్డి, లాయర్ నాగేంద్రారెడ్డి, బొబ్బల మద్దిలేటిరెడ్డి, శేషారెడ్డి, యాగంటిపల్లె సుధాకర్, నాగయ్య అభినందించారు.

టీడీపీతోనే బీసీల సాధికారత

చాగలమర్రి, ఏప్రిల్ 15: టీడీపీతోనే బీసీల సాధికారత సాధ్యమని టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి గుత్తి నరసింహులు, మండల బీసీ సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణగౌడ్ తెలిపారు. సోమవారం బీసీ సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ సబ్‌ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.150 కోట్లు ఖర్చు చేస్తారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో సబ్‌ప్లాన్ నిధులు నిర్వీర్యం చేశారని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

దొంగతనానికి యత్నం

కోవెలకుంట్ల, ఏప్రిల్ 15 : కోవెలకుంట్ల పట్టణంలో గుండయ్య అనే వ్యక్తి ఇంట్లో దొంగతనానికి యత్నం జరిగింది. ఈ ఘటన ఆదివారం అర్ధరాత్రి జరిగింది. గుండయ్య కుటుంబసభ్యులు ఆదివారం ఇంటిపైన నిద్రిస్తుండగా దొంగలు ఇంట్లోకి చొరబడడానికి యత్నిస్తుండగా శబ్దం రావడంతో గుండయ్య కుటుంబసభ్యులు ఇంటి పైనుంచి దిగి వచ్చి వారిని వెంబడించేసరికి దొంగలు పారిపోయారు. అయితే ఒక దొంగ సెల్‌ఫోన్ కింద పడడంతో గుండయ్య కుటుంబ సభ్యులు దానికి స్వాధీనం చేసుకొని కోవెలకుంట్ల పోలీసులకు అప్పగించారు. సెల్‌ఫోన్ ఆధారంగా ఎస్‌ఐ వరప్రసాద్, పోలీసులు విచారణ దొంగలు కోవెల కుంట్లకు చెందిన వారిగా గుర్తించి అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు

రాక్షస పాలనకు అంతం పలకాలి: అఖిలప్రియ



టీడీపీలో చేరిన వారితో అఖిలప్రియ

ఆళ్లగడ్డ, ఏప్రిల్ 15: రాష్ట్రంలో రాక్షస పాలనకు అంతం చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి అఖిలప్రియ అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని ఆమె స్వగృహంలో దొర్నిపాడు మండలం క్రిష్టిపాడు వైసీపీ ఎంపీటీసీ కట్టుబడి మహబూబ్‌బాషాతో పాటు మరో 50 కుటుంబాలు, ఎర్రగుంట్లలోని 5 కుటుంబాలు, ఆళ్లగడ్డ పట్టణంలోని ఐదు కుటుంబాలు అఖిలప్రియ సమక్షంలో టీడీపీ చేరారు. కార్యక్రమంలో బార్గవ్‌రామ్‌నాయుడు, గంగుల పృథ్వీరాజారెడ్డి, గంగుల ప్రహ్లాదరెడ్డి, కాటన్‌బోర్డు మాజీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

- సానుభూతి కోసమే రాయితోదాడి సీఎంజగన్‌పై రాయితో దాడి సానుభూతి కోసమేనని మాజీ మంత్రి అఖిలప్రియ అన్నారు. సమావేశంలో దొర్నిపాడు మాజీ ఎంపీపీ భూమా బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన 100 కుటుంబాలు

దొర్నిపాడు: మండల పరిధిలోని క్రిష్టిపాడు గ్రామంలో వైసీపీకి షాక్ తగిలింది. సోమవారం క్రిష్టిపాడు గ్రామానికి చెందిన ఎంపీటీసీ కట్టుబడి మహబూబ్‌బాషా, మండల జనసేన నాయకుడు మహబూబ్ దౌలా, చిన్న మహమ్మద్, మాబాషా, కట్టుబడి పక్కృద్దీన్‌లతో పాటు మరో 100 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు.

శిరివెళ్ల: రాష్ట్రంలోని ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యమే ప్రజలకు శాపంగా మారిందని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. శిరివెళ్లలోని పలు బూత్‌లలో ఆమె సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ఖండె శ్యాంసుందర్‌లాల్, ఖండె ఆనంద్ గురూజీ, ఖండె గోపాల్, యామా గుర్రప్ప, సూరా రామ, బీసీ ఖాజా హుసేన్ పాల్గొన్నారు.

వైసీపీలో దళితులకు రక్షణ కరువు

» మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి సమక్షంలో 95 కుటుంబాలు టీడీపీలో చేరిక

బనగానపల్లె, ఏప్రిల్ 15: వైసీపీ ప్రభుత్వంలో దళితులకు రక్షణ కరువైందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఒక్క రోజే 95 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. బనగానపల్లె పట్టణానికి చెందిన 40 కుటుంబాలు, సంజామల మండలం బొందలదిన్నెకు చెందిన 45 దళిత కుటుంబాలు బనగానపల్లె టీడీపీ కార్యాలయంలో బీసీ జనార్దన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి బీసీ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రంలో వందల మంది దళితులపై దాడులు జరిగాయన్నారు. టీడీపీలో చేరిన వారిలో సంజామల మండలం బొందలదిన్నె గ్రామానికి చెందిన నీసుప్రసాద్, నీసుకర్ల, భాస్కర్, వెంకటేశ్వర్లు, యేసుదాసు, నాగేంద్ర, మద్దిలేటి, రంగయ్య, ఏసురత్నం, అశోక్ తదితరులు ఉన్నారు. అలాగే బనగానపల్లె పట్టణంలోని కొండపేటకు చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు అబ్దుల్‌రహీంనా యక్, అబ్దుల్ యూనుస్ నాయక్, జానీబాషా, మాబాషా, నూర్‌బాషా, మాలి, సాధిక్, కార్పెంటర్ అల్లాబకాస్, మగ్బుల్‌బాషా, మహమ్మద్‌ఆలీ రసూల్, హుసేన్‌వలి, హుసేన్‌బాషా, సుధాకర్, మాలిక్‌బాషా తదితరులు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వైసీపీలో చేరిన వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి లేకుండా పోయిందన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈసందర్భంగా బీసీ మాట్లాడుతూ టీడీపీలో చేరిన వారికి సముచి తస్థానం కల్పిస్తామన్నారు.



బీసీ జనార్దన్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన దళిత కుటుంబాలు

దళిత మహిళలకు వైసీపీలో రక్షణలేదు: బీసీ ఇందిరమ్మ

వైసీపీ ప్రభుత్వంలో దళిత మహిళలకు రక్షణలేదని టీడీపీ నాయకురాలు బీసీ ఇందిరమ్మ అన్నారు. సోమవారం సంజామల మండలం బొందలదిన్నెకు చెందిన 12 వైసీపీకి చెందిన దళిత మహిళా కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఈసందర్భంగా బీసీ ఇందిరమ్మ మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే మహాశక్తి పథకం ద్వారా మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆడబిడ్డ నిధి కింద రూ.18వేలు, తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలు చదువుతుంటూ అందరికీ సంవత్సరానికి రూ.15000 అందిస్తామన్నారు. టీడీపీలో చేరిన వారిలో సంజామల మండలం బొందలదిన్నె గ్రామ వైసీపీకి చెం దిన భాగ్యమ్మ, శాంతికుమారి, కుమారి, రమణమ్మ, బాలమ్మ, మేరమ్మ, భాగ్యలక్ష్మి, వెంకటమ్మ, లీలావతి, అంజనమ్మ, రత్నమ్మ ఉన్నారు.





బీసీ సమక్షంలో టీడీపీలో చేరిన బనగానపల్లె మాజీ ఎంపీటీసీ అబ్దుల్‌రహీం నాయక్ తదితరులు, బీసీ ఇందిరమ్మ సమక్షంలో టీడీపీలో చేరిన బొందలదిన్నె దళిత మహిళలు

ఎస్సీ వర్గీకరణకు వైసీపీ సహకరించలేదు

ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు ఈశ్వరయ్య



మాట్లాడుతున్న ఈశ్వరయ్య

డోన్(రూరల్), ఏప్రిల్ 15: ఎస్సీ వర్గీకరణకు వైసీపీ ప్రభుత్వం సహకరించలేదని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు గుండాల ఈశ్వరయ్య మాదిగ ఆరోపించారు. సోమవారం సాయంత్రం ఆయన డోన్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎస్సీ వర్గీకరణకు పూర్తిగా సహకరిస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని ఆయన అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుపై తమకు పూర్తిగా నమ్మకం విశ్వాసం ఉందని, ఇందులో భాగంగా టీడీపీ కూటమి విజయానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 17వ తేదీన డోన్‌లో మాదిగ, ఉప కులాలు, వికలాంగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మాదిగలు తరలిరావాలని కోరారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు



వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీసులు

రుద్రవరం, ఏప్రిల్ 15: ఎన్నికల కోడ్ ఉల్లంఘించి వాహనాల్లో మద్యం, డబ్బు రవాణా చేస్తే చర్యలు తప్పవని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి రాణి, ఎస్‌ఐ నిరంజన్‌రెడి అన్నారు. సోమవారం రుద్రవరం - రెడ్డిపల్లె మధ్య వాహనాలను తనిఖీ చేశారు. వాహనాల్లో మద్యం, డబ్బు రవాణా చేస్తే ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్లన్నారు.

- ఎన్నికల నియామావళికి లోబడి విధులు నిర్వర్తించాలని మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అధికారి రామచంద్ర అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ విధులు నిర్వహిస్తున్న అధికారులు ఎన్నికల నియమావళిని అనుసరించాలన్నారు.

రూ.2.4 లక్షలు స్వాధీనం

శిరివెళ్ల, ఏప్రిల్ 15 : శిరివెళ్లలో ఎలాంటి పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.2.4 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ చంద్రబాబు సోమవారం తెలిపారు. ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్‌తో కలిసి గ్రామంలో తనిఖీలు నిర్వహిస్తుండగా కోవెలకుంట్లకు చెందిన గిరీష్ కుమార్ అనే వ్యక్తి వద్ద నుంచి నగదును సీజ్ చేసినట్లు తెలిపారు. సదరు నగదును నంద్యాల ట్రెజరీ కార్యాలయంలో అప్పగిస్తామని సీఐ తెలిపారు. నగదుకు సంబంధించిన ఆధారాలను ట్రెజరీలో అందజేసి నగదును విడుదల చేయించుకోవచ్చని వెల్లడించారు.

పండ్ల తోటల సాగు లాభదాయకం

చాగలమర్రి, ఏప్రిల్ 15: గ్రామాల్లో రైతులు పండ్ల తోటల సాగు వల్ల లాభాదాయకం ఉంటుందని ఉపాధిహామీ ఏపీవో నిర్మల తెలిపారు. సోమవారం చాగలమర్రి ఉపాధి కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది 300 ఎకరాల్లో పండ్ల తోటల సాగుకు లక్ష్యం ఉందని అన్నారు. ఉపాధిహామీ సిబ్బంది పండ్ల తోటల సాగుకు రైతులను ప్రోత్సహించాలని సూచించారు. 100 శాతం సబ్సిడీతో 16 రకాల పండ్ల తోటల మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మూడేళ్ల పాటు ఉపాధిహామీ నిధులు మంజూరు చేస్తామని అన్నారు. ఆయా గ్రామాల్లో 2,300 మంది కూలీలు ఉపాధి పనులు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

వంద రోజులు పని కల్పించాలి



ఉపాధి కూలీలకు అవగాహన కల్పిస్తున్న జిల్లా అధికారి

చాగలమర్రి, ఏప్రిల్ 15: గ్రామాల్లో ఉపాధి కూలీలకు 100 రోజులు పనిదినాలు కల్పించేలా పనులు చూపించాలని ఉపాధి హామీ జిల్లా అధికారి అంబుడ్స్‌మెన్ సూచించారు. సోమవారం పెద్దబోదనం గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు వడదెబ్బపై అవగాహన కల్పించారు. ఎండలు అధికమవుతుండటంతో వడదెబ్బ సోకకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వడదెబ్బ సోకిన వెంటనే వైద్య చికిత్సలు చేయించుకోవాలని అన్నారు. ఉపాధి కూలీలకు ప్రభుత్వం వేసవి అలవెన్స్ కూడా మంజూరు చేస్తుందని అన్నారు. ఉపాధి కూలీలకు వేసవిలో తాగునీరు, నీడ ఉండేందుకు పట్టలు కూడా అందజేయడం జరుగుతుందని అన్నారు. కూలీలు ఉదయం పూటనే పనులు చేసుకోవాలని, ఎండలో పనులు చేయరాదని అన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో టీఏలు, కంప్యూటర్ ఆపరేటర్లచే సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీవో నిర్మల, టీఏలు పాల్గొన్నారు.

వసంతోత్సవంతో ముగిసిన ఉగాది వేడుకలు

బనగానపల్లె రూరల్, ఏప్రిల్ 15: నందవరం చౌడేశ్వరిదేవి ఆలయం లో 7రోజుల పాటు జరిగిన ఉగాది బ్రహ్మోత్సవాల వసంతోత్సవంతో సోమవారం ముగిశాయి. ఉగాది పండుగ సందర్భంగా ఈనెల 9వ తేదీ నుంచి 15వ తేదీ సోమవారం వరకు చౌడేశ్వరిదేవి రాయబారాది, జ్యోతి, రథ, వసంతోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్, ఈఓ జి. కామేశ్వరమ్మ ఆధ్వర్యంలో గ్రామంలోని శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవ స్వామి, చౌడేశ్వరిదేవి అమ్మవారి ఉత్సవమూర్తులను ఊరేగించారు. ఆలయ కోనేటి వద్ద ఉత్సమూర్తులకు చక్రస్నానం చేయించి తిరిగి ఆలయా ల్లోకి తీసికెళ్లడంతో వసంతోత్సవం ముగిసింది.



వసంతోత్సవంలో పాల్గొన్న ఆలయ సిబ్బంది, అర్చకులు

ఒట్టిపోయిన రాజోలి ఆనకట్ట



నీరు లేక ఒట్టిపోయిన రాజోలి ఆనకట్ట

చాగలమర్రి, ఏప్రిల్ 15: మండలంలోని రాజోలి గ్రామ సమీపంలో కుందూ వద్ద ఏర్పాటు చేసిన రాజోలి ఆనకట్ట నీరు లేక ఒట్టిపోయింది. వేసవి కాలంలో నీరు లేకపోవడంతో రైతులు, మూగ జీవాలు, కూలీలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. నీరు లేకపోవడంతో పరిసర గ్రామాల ప్రజలు తాగు, సాగునీటి కోసం కష్టాలు పడుతున్నారు. ఎగువ నుంచి రాజోలి ఆనకట్టకు నీరు విడుదల చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

నేలబిలంలో వసంత నవరాత్రుల పూజలు



పూజలందున్న నేలబిలం మల్లేశ్వర స్వామి

కొలిమిగుండ్ల రూరల్, ఏప్రిల్ 15: మండలంలోని బందార్లపల్లె సమీపంలో వెలసిన నేలబిలం మల్లేశ్వర స్వామి ఆలయంలో వసంత నవరాత్రుల పూజలను సోమవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రవి స్వామివార్లకు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలకు చెందిన భక్తులు తరలివచ్చి స్వామివార్లను దర్శించుకున్నారు.

- బెలుం గ్రామంలో వెలసిన సిద్ధరామేశ్వర స్వామి ఆలయంలో సోమవారం మండల పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఆలయ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠ నిర్వహించి 41వ రోజు ముగిసిన సందర్భంగా స్వామివారి కల్యాణం, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

వైభవంగా దీపోత్సవం

చాగలమర్రి, ఏప్రిల్ 15: చాగలమర్రి గ్రామంలోని పట్టాభిరామ, కోదండ రామాలయంలో శ్రీరామనవమి నవరాత్రుల సందర్భంగా సోమవారం మహిళలు సామూహికంగా 108 దీపాలచే దీపోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఎస్ఎస్ఎఫ్ మహిళా కన్వీనర్ భవాని ఆధ్వర్యంలో సీతారాములకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు లక్ష్మణబాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రేపటి నుంచి శ్రీరామనవమి ఉత్సవాలు



యర్రగుంట్లలో ఉత్సవాలకు ముస్తాబవుతున్న రామాలయం

శిరివెళ్ల, ఏప్రిల్ 15: మండలంలోని యర్రగుంట్ల గ్రామంలో వెలసిన రామస్వామి ఆలయంలో ఈ నెల 17 నుంచి శ్రీరామనవమి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రూపు దేవాలయాల ఈవో బీవీ నరసయ్య సోమవారం తెలిపారు. వేడుకల్లో భాగంగా గ్రామానికి చెందిన ఓనమాల సీతారామయ్య, నుగ్గు సుబ్రమణ్యం కుటుంబసభ్యులు ఉభయదారులుగా వ్యవహరిస్తూ 17న సీతారాముల ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 18న హనుద్వాహనం, 19న గరుడోత్సవం, 20న రథోత్సవం, 21న వసంతోత్సవం, పాన్పుసేవతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. స్వామి వారి కల్యాణం అనంతరం భక్తులకు అన్నదాన వితరణ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

కొలిమిగుండ్ల రూరల్, ఏప్రిల్ 15: మండలంలో శ్రీరామ నవమి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రామాలయాల నిర్వాహకులు తెలిపారు. బుధవారం శ్రీరామ నవమిని పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాల్లో సీతారాముల కళ్యాణం, ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

గడ్డివాములు దగ్ధం

రూ.1.50 లక్షల నష్టం

రుద్రవరం, ఏప్రిల్ 15 : మండలంలోని యల్లావత్తుల గ్రామ సమీపంలో సోమవారం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని రెండు గడ్డివాములు దగ్ధమయ్యాయి. పాణ్యం శ్రీనివాసులు, పెద్దిహరి అనే రైతులు పశువుల కోసం వరిగడ్డిని నిల్వ ఉంచుకున్నారు. ప్రమాదవశాత్తు నిప్పంటుకుని రెండు గడ్డివాములు దగ్ధమయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది గ్రామానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రూ.1.50 లక్షల నష్టం వాటిల్లింది. పశుగ్రాసం దగ్ధమైపోవడంతో పాడి పశువులను ఎలా పోషించాలని ఆవేదన వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

రుద్రవరం, ఏప్రిల్ 15 : మండలంలోని నరసాపురం గ్రామంలో సోమవారం రోడ్డు మీద వెళుతున్న గడ్డి ట్రాక్టరును తప్పించబోయి కారు - ఆటో ఢీకొన్న సంఘటనలో నలుగురు స్వల్పగాయాలతో బయటపడ్డారు. కాకినాడ చెందిన ఈ వ్యక్తులు కారులో అహోబిలం వెళ్లి లక్ష్మీ నరసింహస్వామి దర్శనం చేసుకొని తిరిగి ఆళ్లగడ్డ వెళుతుండగా, అహోబిలం వెళుతున్న ఆటో ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. కారు రోడ్డు పక్కనే ఉన్న మిద్దెను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవరుకు, కారులో ఉన్న ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



కొత్తబస్టాండులో డెమో నిర్వహిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

డోన్(రూరల్), ఏప్రిల్ 15: అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని డోన్ అగ్నిమాపక అధికారి రంగస్వామి గౌడు అన్నారు. సోమవారం అగ్నిమాపక భద్రత వారోత్సవాల్లో భాగంగా పట్టణంలో కొత్తబస్టాండు డెమో కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రయాణికులకు అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్ర మంలో అగ్నిమాపక సిబ్బంది, ఎల్ఎఫ్‌వోలు రంగస్వామి, ప్రభాకర్, డీవోపీ రాజు, ఫైర్‌మెన్లు రాజశేఖర్, హరి, హోంగార్డు గౌరి శంకర్ పాల్గొన్నారు.

డోన్‌ను కర్నూలు జిల్లాలో కలిపి తీరుతాం: కోట్ల



మాట్లాడుతున్న కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి

డోన్(రూరల్), ఏప్రిల్ 15: తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డోన్ నియోజకవర్గాన్ని కర్నూలు జిల్లాలో కలిపి తీరుతామని డోన్ అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. డోన్ మండలంలోని ఉడుముల పాడు గ్రామంలో సోమవారం సాయంత్రం బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించారు. అలాగే మండలంలోని జగదుర్తి, తాటిమానుకొత్తూరు గ్రామాలో కోట్ల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ధర్మవరం సుబ్బారెడ్డి, డీసీసీ మాజీ చైర్మన్ లక్ష్మీరెడ్డి, వలసల రామక్రిష్ణ, మురళీకృష్ణగౌడు, టీఈ కేశన్నగౌడు పాల్గొన్నారు.

- కర్నూలు పార్లమెంటు టీడీపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు సోమవారం డోన్‌లో కోట్ల సూర్యప్రకాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు.
- డోన్ మండలం ఉడుములపాడు గ్రామంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. జనసేన నాయకులు ఆలా మోహన్ రెడ్డి, గడ్డం బ్రహ్మం, రాంబాబు, బాల్‌రాజు పాల్గొన్నారు.
- డోన్ పట్టణంలోని ఒకటో వార్డులో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా కోట్ల కూతురు నివేదిత టీడీపీ పట్టణ యువ నాయ కులు ధర్మవరం భరత్ రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు.

బేతంచెర్ల: పట్టణంలోని డ్రైవర్స్ కాలనీకి చెందిన వైసీపీ కార్యకర్తలు నారాయణరెడ్డితోపాటు సుమారు 50 మంది డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ సమక్షంలో టీడీపీలో చేరారు. టీడీపీ నాయకులు ఎల్లనాగయ్య, బుగ్గన ప్రసన్న లక్ష్మి, మాజీ మండల ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్యాపిలి: ప్యాపిలి పట్టణంలోని బీసీ కాలనీలో కోట్ల కుమార్తె చిత్రమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వై నాగేశ్వరరావుయాదవ్, టిశ్రీనివాసులు పాల్గొన్నారు.